RNI No - APTEL/2022/81596

# జనోదయ

కరీంనగర్ శనివారం 07.02.2026 సంపుటి : 03 సంచిక : 65 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Saturday 07.02.2026 Volume: 03 Issue 65 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## అగ్ని-3 క్షిపణి పరీక్ష విజయవంతం



**బాలాసోర్:** మధ్య శ్రేణి బాలిస్టిక్ క్షిపణి అగ్ని-3ని భా రత్ శు క్రవారం విజయవం తంగా పరీక్షించింది. ఒడి శా చాందిపూ ర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి శు క్రవారం ఈ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్ష అన్ని కార్యాచరణ, సాంకేతిక, పారామితులను ధ్రువీకరిం చిందని ఒక అధికారి తెలిపారు.దీనిని వ్యూహాత్మక దళాల కమాండ్ ఆధ్వర్యంలో చేపట్టినట్టు ఆయన చెప్పారు.

## ఏడుగురు నక్సల్స్

# ఎన్‌కౌంటర్

**మృతుల్లో కామారెడ్డి జిల్లా నేత ప్రభాకర్ కూడా..**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 6:** భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర పోరులో ఓ జవాన్ సహా ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఈ ఘటన మహారాష్ట్ర లో ని గడ్చిరోలి జిల్లాలో శుక్రవారం చోటుచేసుకుంది. ఫోదే వాడ సమీప అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరి స్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో బా మ్రాగఢ్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఆధ్వ ర్యంలో 14 సీ-60 జవాన్ల యూనిట్లు ఆ ప్రాంతంలో గురువారం సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.ఈ క్రమంలో గురువారం రా త్రి ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. పోలీసుల కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మరణించినట్టు అధికారులు తెలిపారు. మావోయిస్టుల కాల్పుల్లో కమాం డో దీపక్ చిన్నా మడవి మృతిచెందారు. మృతుల్లో 10వ నెంబర్ కంపెనీ ఇన్‌చార్జి ప్రభాకర్ ఉన్నట్లు పోలీస్ అధి కారులు వెల్లడించారు. కామారెడ్డి జిల్లాకు చెందిన ప్రభా కర్‌పై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# విశ్వ విజేతగా భారత్

**○ వైభవ్ సూర్యవంశీ శతక విధ్వంసం**

**అండర్-19 ప్రపంచకప్ భారత్ కైవసం**

**ఫైనల్లో ఇంగ్లండ్‌పై అద్భుత విజయం**


7లో..

**అండర్-19 ప్రపంచకప్‌లో భారత్ టైటిల్ విజేతగా నిలిచింది. టైటిల్ ఫేవరేట్ హోదాకు తగ్గట్లు మెగాటోర్నీలో అపజయమెరుగని యువ భారత్ ఆరోసారి వరల్డ్‌కప్‌ను తమ సొంతం చేసుకుంది. శనివారం పరుగుల వరద పారిన ఫైనల్ పోరులో ఇంగ్లండ్‌పై టీమ్‌ఇండియా 100 పరుగుల తేడాతో చరిత్రాత్మక విజయాన్ని అందుకుంది. మెగాటోర్నీలో ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ ముందుకు సాగిన ఆయూశ్ మాత్రె సారథ్యంలోని యువ భారత్..విజయదుందుభి మోగించింది. తొలుత ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(80 బంతుల్లో 175, 15ఫోర్లు, 15సిక్స్‌లు) ధనాధన్ సెంచరీకి తోడు కెప్టెన్ ఆయూశ్ మాత్రె(53), అభిజ్ఞాన్ కుందు(40) రాణించడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 411/9 స్కోరు చేసింది. హైదరాబాదీ బ్యాటర్ ఆరోన్ జార్జ్ (9)నిరాశపరి చినా..సూర్యవంశీ తన సహజసిద్ధమైన శైలిలో బౌండరీలతో విరుచుకుపడ్డాడు.**

# మోసపోకండి... గోసపడకండి

**కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పండి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**


4లో..

# బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్

**30 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత**

**వార్డెన్ నిర్లక్ష్యంపై అర్ధరాత్రి వసతి గృహం ఎదుట విద్యార్థినిల ఆందోళన**


6లో..

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు...

**మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోండి..**

**అసెంబ్లీ స్పీకర్‌కి సుప్రీంకోర్టు ఆదేశం**

**ఢిల్లీ, ఫిబ్రవరి 6 :** తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరా యింపు ఎమ్మెల్యేల కేసు విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో శు క్రవారం జరిగిన విచారణలో కీలక పరి ణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్ , బీజేపీ (దీప్రా) దాఖలు చేసిన పిటి షన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు విని పిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోం దని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ ప్రక్రి య పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు. అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతం లోనే గుర్తు చేసిన ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా (సానుకూ లంగా) ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసు కున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమ లు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు



చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువు లోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎ లాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పు డు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవే క్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీ య భవిష్యత్తుపై ప్రభావం చూపే అవ కాశం ఉంది.

# మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ

**కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్:** మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత వెల్లడించారు. తన రాజ కీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుం టానని చెప్పారు. తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుం దని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరి గిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే ము న్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమ య్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించా రు.తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుం టనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నాన న్నారు. రాజకీయాల్లో విమర్శలు సహ జమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబో నని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్ప ష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రక టనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యత సంత రించుకున్నాయి.



మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత వెల్లడించారు. తన రాజ కీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుం టానని చెప్పారు.

# బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వండి

**ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పిలుపు**

**జనోదయ, పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 6:**





'మోసకారులకు బుద్ధి చెప్పే సమయం వచ్చింది... ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలి' అంటూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పెద్దపల్లి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపల్లిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, పెద్దపల్లి ఎన్నికల ఇంచార్జ్ ఆనంద్ గౌడ్‌లతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మున్సిపాలిటీ 9వ వార్డు అభ్యర్థి బొల్లం అనిల్‌తో పాటు ఇతర బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రజల మధ్యకు వెళ్లారు. ఈ సందర్భంగా చీకురాయి రోడ్డులో బీజేపీ కార్యాలయాన్ని స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ప్రజలతో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను గెలిపించి ప్రజలు మోసపోయారని, పదేళ్లపాటు బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చినా అభివృద్ధి ఫలితాలు కనిపించలేదని విమర్శించారు. పాలకులు సొంత లాభాలకే పరిమితమై, పెద్దపల్లికి తగిన న్యాయం చేయలేదన్నారు. ఇక రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకే పరిమితమైందని, మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవడం వల్లే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయని తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ పాలన కారణంగా మున్సిపాలిటీల్లో అభివృద్ధి కుంటుపడుతోందని పేర్కొన్నారు. "ఇకపై ఈ రెండు పార్టీలకు ఓటేసినా మార్పు ఉండదు. బీజేపీని నమ్మి గెలిపిస్తే కేంద్ర నిధులన్నీ తీసుకొచ్చి, పెద్దపల్లిని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తాం" అని మల్క కొమరయ్య హామీ ఇచ్చారు. అన్ని వార్డులతో పాటు ఛైర్మన్ పీఠం గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# రేచపల్లి రైతుల బాధలు పట్టించుకోండి

**అగ్రికల్చర్ క్లస్టర్ ఏర్పాటు కోసం సర్పంచ్ బాస మహేష్ వినతి**



**జనోదయ, జగిత్యాల, ఫిబ్రవరి 06**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని ఉమ్మడి రేచపల్లి గ్రామంలో తక్షణమే అగ్రికల్చర్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ బాస మహేష్ జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం సమర్పించారు. నాలుగు గ్రామపంచాయతీలతో కూడిన ఉమ్మడి రేచపల్లిలో 10 వేల మందికి పైగా జనాభా, 5 వేల ఎకరాలకు మించిన సాగుభూములు ఉన్నప్పటికీ, ఇప్పటికీ కనీస వ్యవసాయ మౌలిక సదుపాయాలు లేకపోవడం దురదృష్టకరమని సర్పంచ్ బాస మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందకపోవడం, సాంకేతిక మార్గదర్శక లోపం, వ్యవసాయ యంత్రాల కొరత కారణంగా రైతులు అధిక ఖర్చులు భరించి అప్పుల పాలవుతున్నారని తెలిపారు. రేచపల్లిలో అగ్రికల్చర్ క్లస్టర్ ఏర్పాటు చేస్తే ఒకే కేంద్రంలో అన్ని వ్యవసాయ ఇన్‌పుట్స్, శిక్షణ, యంత్రాలు, మార్కెటింగ్ సదుపాయాలు లభించి రైతుల ఆదాయం పెరుగుతుందని అన్నారు. రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని రేచపల్లిని అగ్రికల్చర్ క్లస్టర్‌గా ప్రకటించి తక్షణ చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా వ్యవసాయ శాఖను సర్పంచ్ బాస మహేష్ కోరారు.

## బీర్పూర్ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న

# డా. బోగ శ్రావణి ప్రవీణ్



**జనోదయ, జగిత్యాల, ఫిబ్రవరి 06**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి ప్రవీణ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం స్వామివారి ఆశీస్సులు కోరినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాత రమేష్, ఘర్షకుర్తి రమేష్, మధుర వేణి మహేష్ యాదవ్, పెంద్యాల ప్రతాప్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో యావర్ రోడ్డు విస్తరణకు చర్యలు

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జనోదయ, జగిత్యాల, ఫిబ్రవరి 06**



జగిత్యాల మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాల– రాయికల్ పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనే తన లక్ష్యమని అన్నారు. 2021లో జగిత్యాల పట్టణంలో 12 జోన్లకు సంబంధించి 121 సర్వే నంబర్లను మార్చినట్లు తెలిపారు. యావర్ రోడ్డు పక్కన ఉన్న ప్రాంతాలను రెసిడెన్షియల్, కమ్యూనికేషన్ జోన్ నుంచి కమర్షియల్ జోన్‌గా మార్చడంతో పాటు యావర్ రోడ్డును 100 అడుగుల రోడ్డుగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. యావర్ రోడ్డు విస్తరణ జగిత్యాల ప్రజల చిరకాల కోరిక అని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. భూమి కోల్పోయే వారికి టీ డీ ఆర్ విధానం ద్వారా నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. నిన్న గుమ్మాపూర్ సభలో ముఖ్యమంత్రి యావర్ రోడ్డు విస్తరణతో పాటు ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం, మినీ స్టేడియానికి అవసరమైన స్థలాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. ప్రభుత్వంతో కలిసి పనిచేసే కౌన్సిలర్లను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని పిలుపునిచ్చారు. యావర్ రోడ్డు విస్తరణకు హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జగిత్యాల జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మీరు బాధపడకండి.. మిమ్మల్ని గెలిపిస్తాం

**జీవన్ రెడ్డికి ఓటర్ల భరోసా**

**జనోదయ, జగిత్యాల, ఫిబ్రవరి 06**



జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి 24, 25 వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఓటర్లు "మీరు బాధపడకండి.. మిమ్మల్ని గెలిపిస్తాం" అంటూ జీవన్ రెడ్డికి భరోసా ఇచ్చారు. జగిత్యాల పట్టణంలోని మార్కండేయ ఆలయంలో కౌన్సిలర్ అభ్యర్థులు మానపురి పవిత్ర మహేష్, సామల జమున రాజశేఖర్, పులి రాముతో కలిసి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం వందలాది మంది కార్య కర్తలు, అభిమానులతో కలిసి ప్లకార్డులు పట్టుకొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. హోటళ్లలో, దుకాణాల వద్ద, మహిళల ను కలుసుకుని తాను మద్దతిస్తున్న అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. జీవన్ రెడ్డి ప్రచారంతో అభ్యర్థుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద జరిగిన సభలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ, జగిత్యాలలో ఎన్నికలు గందరగోళంగా మారాయని విమర్శించారు. ఎవరు ఏ పార్టీకి చెందినవారో తెలియని పరిస్థితి ఉందని, కాంగ్రెస్‌కు జీవితంలో ఓటు వేయని వారికి టికెట్లు ఇవ్వడంపై ప్రశ్నించారు. యావర్ రోడ్డు విస్తరణ అంశంపై మాట్లాడుతూ, తాను గతంలో యావర్ రోడ్డును 40 అడుగుల నుంచి 60 అడుగులకు విస్తరించానని గుర్తు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో విస్తరణ చేయకపోవడం వైఫల్యం కాదా అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 20 24లో యావర్ రోడ్డు విస్తరణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు తెలిపారు. ఇప్పుడు కొత్తగా వినతి పత్రం ఇవ్వడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. జగిత్యాల అభివృద్ధికి తాను చేసిన పనులను వివరించిన జీవన్ రెడ్డి, జేఎన్‌టీయూ కళాశాల, వ్యవసాయ కళాశాల, నిరుద్యోగుల శిక్షణ కేంద్రం, త్రాగునీటి సరఫరా, అంగడి బజార్ దుకాణాల నిర్మాణం, అంగడి చిట్టి రద్దు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు. బలహీన వర్గాల హక్కుల విషయంలో రాజీ పడలేదని, వారి హక్కుల కోసం సీఎం దృష్టికి తీసుకెళ్లి పోరాడినట్లు చెప్పారు. తనను నమ్ముకున్నవారి కోసం చివరి వరకు పోరాడుతానని స్పష్టం చేశారు. జీవన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరుతూ, జగిత్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తామ

# రాతికొండల్లో కొలువైన శివుడు

తెలంగాణలోని వేములవాడ రాజరా జేశ్వర దేవస్థానం తర్వాత అంతటి మహిమగల అతి ప్రాచీన శైవ క్షేత్రం ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ప్రస్తుత మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలో కొలువై ఉంది. తెలంగాణలోనే ఈ దేవస్థానానికి రెండవ వేములవాడగా పేరుంది. ప్రకృతి వైవిధ్య భరితమైన వాతావరణంలో నిత్య పూజలందుకుంటున్న ఈ పుణ్యక్షేత్రం భక్తులకు కొంగు బంగారమై విరాజిల్లుతోంది.

- భారతదేశంలోని ప్రాచీన పురాతన శివాలయాల్లో ఒకటిగా బుగ్గ
- తెలంగాణలో రెండవ వేములవాడగా ప్రసిద్ధి

**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 5:**

తెలంగాణలోని వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానం తర్వాత అంతటి మహిమగల అతి ప్రాచీన శైవ క్షేత్రం ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ప్రస్తుత మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలో కొలువై ఉంది. తెలంగాణలోనే ఈ దేవస్థానానికి రెండవ వేములవాడగా పేరుంది. ప్రకృతి వైవిధ్య భరితమైన వాతావరణంలో నిత్య పూజలందుకుంటున్న ఈ పుణ్యక్షేత్రం భక్తులకు కొంగు బంగారమై విరాజిల్లుతోంది. ఇక్కడ స్వయంభుగా వెలసిన రాతి శివలింగాన్ని లిప్తపాటు సమయం కూడా ఆగకుండా నిత్య జలధార అభిషేకిస్తుంది. భారతదేశంలో నిత్యం జలం ప్రవహించే తొమ్మిది మహిమాన్విత (మహానంది, జంబుకేశ్వర్ , బుగ్గ రామలింగేశ్వర్ , కర్ణాటక మండల గణపతి, హైదరాబాద్ కాశీబుగ్గ ఆలయం, బెంగళూరు మల్లేశ్వర్ , అలంపూర్ , సిద్ధ గంగ) లాంటి శివాలయాల మాదిరిగా ఈ శైవ క్షేత్రం కూడా ఒకటి. ఇంతటి మహిమ గల శైవ క్షేత్రం కోసం తెలుసుకోవాలనుకుంటున్నారా. అయితే శివరాత్రికి ముందుగా ఇక్కడికి వచ్చే అశేష భక్తజనం కోసం జనోదయ అందిస్తున్న ఈ ప్రత్యేక కథనాన్ని తప్పకుండా చదవాల్సిందే..!

ఉమ్మడి ఆదిలాబాద్‌లోని మంచిర్యాల జిల్లాలో గల బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో దట్టమైన బుగ్గ కీకారణ్యంలో మూడు కొండల నడుమ ఈ పురాతన శైవక్షేత్రం స్వయంభుగా వెలసి శ్రీ బుగ్గ రాజ రాజేశ్వ రాలయంగా భక్తుల జనుల పూజలందుకుంటుంది. దట్టమైన కీకారణ్యంలో ఉండే ఈ ఆలయానికి గతంలో మహాశివరాత్రి పర్వదినం నాడే భక్తులు సందర్శించి చెల్లించుకుంటుండేవారు. బెల్లంపల్లి నుండి ఈ దేవాలయానికి వెళ్లాలంటే కన్నాల గ్రామం నుండి 4 కిలోమీటర్ల పొడవునా ఉన్న అడవిలో నుండి వెళ్లాల్సిందే. అటవీ ప్రాంతంలో జంతువుల భయంతో ఇక్కడ జరిగే శివరాత్రి ఉత్సవాలకు మాత్రమే భక్తులు రావడం జరిగేది. రాజరాజేశ్వరుడు స్వయంగా వెలసిన ఈ దేవాలయంలో రాతి శివలింగంపై నిత్య జలధార అభిషేకం చేస్తూ దర్శనివ్వడాన్ని ప్రత్యేకంగా భావించి భక్తులు నిత్య పూజల్లో పాల్గొంటున్నారు. బుగ్గ రాజరాజేశ్వరున్ని మది నిండా తెలిస్తే కోరిన కోరికలు తీరుస్తాడన్న ప్రగాఢ విశ్వాసంతో తీరొక్క నైవేద్యాలతో మొక్కలను తీర్చుకుంటారు. ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాన జరిగే శివపార్వతుల కళ్యాణ ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు అశేషంగా తరలి వస్తారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు హైదరాబాద్, మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్ ప్రాంతాల నుండి ఈ శైవ క్షేత్రాన్ని తిలకించేందుకు ఇక్కడికి రెండు లక్షలకు పైగా భక్తులు వస్తారు.

## అడవి అందాలకు బుగ్గ ప్రసిద్ధి

బుగ్గ అడవి అందాలకు ఎంతో ప్రసిద్ధి. ఈ ప్రాంతాన్ని పర్యావరణ ప్రేమికులు ఎంతో ఇష్టపడతారు. మూడు వైపులా ఎత్తైన రాతి కొండల నడుమ బుగ్గ రాజ రాజేశ్వరాలయం కొలువై ఉంటుంది. ఆలయానికి పక్కనే కుడి దిశలో ఆంజనేయుని దేవాలయం ప్రత్యేక ఆకర్షణగా దర్శనమిస్తుంది. ఆలయం అడుగు భాగంలో ఇక్కడికి వచ్చే భక్తులు స్నానాలు ఆచరించేందుకు నీటితో నిండిన కోనేరు ఉంటుంది. కోనేటి పక్కనే నాగులమ్మ గుడి సాక్షాత్కరిస్తుంది. మహిళలు ప్రత్యేక పూజలతో నాగులమ్మకు మొక్కు తీర్చుకోవడం ఇక్కడ ప్రధాన ఆనవాయితీ. ఇక్కడ పూజ చేస్తే యువతీయువకులకు వివాహాలు జరుగుతాయని, కొత్తగా పెళ్లయిన నవ గంటలకు సంతానం, మహిళలకు సౌభాగ్యంతో పాటు నాగసర్ప దోషాలు తొలగిపోతాయని విశ్వసిస్తారు. ఇక దేవాలయం ముందు ఎత్తైన గద్దెపై పురాతనమైన రాతి శివలింగం, నందీశ్వరుడు, వినాయకుడి విగ్రహాలు ముచ్చట గొలుపుతాయి. ఎత్తయిన రాతి కొండల పై నుండి కింద ఉన్న శివాలయానికి వెళ్తున్నప్పుడు భక్తులు మాటల్లో చెప్పలేని అనుభూతిని ఆస్వాదిస్తారు.

## కాకతీయుల కాలం నాటి దేవాలయం ఇదీ

కాకతీయుల కాలంలో ఆరాధింపబడ్డ ఈ శైవ క్షేత్రం స్వయంభుగా వెలసిందని ప్రసిద్ధి. బెల్లంపల్లి ప్రాంతానికి చెందిన ఒక సింగరేణి కార్మికుడు శివాలయాన్ని అభివృద్ధి పరిచాడు. అత్యంత మహిమలతో కూడిన ఈ శైవ క్షేత్రాన్ని దర్శిస్తే ఎంతో మానసిక ప్రశాంతత లభిస్తుంది. పురాతన శైవ క్షేత్రాలలో ప్రసిద్ధిగాంచిన ఈ శివాలయంలో గల గర్భగుడిలో వెలసిన రాతి శివలింగంపై త్రిభువనదారిని అయిన గంగమ్మ నిత్యం శివుని అభిషేకిస్తూ కనిపించడం దైవ లీలను చూపిస్తుంది. బుగ్గ అటవీ ప్రాంతంలో అఘోర ఒకరు శివారాధన చేస్తూ ప్రతి శివరాత్రికి కాశీకి వెళ్లి మొక్కు తీర్చుకునేవాడని, వృద్ధాప్యంలో కాశీకి వెళ్లలేక బాధపడుతుంటే అతనికి నిద్రలో శివుడు కనిపించి బుగ్గ ప్రాంతంలో వెలిశానని, తనను సేవించడం కోసం గంగమ్మ మూడు కొండల మధ్య నుండి ప్రవహిస్తూ తనను అభిషేకిస్తుందని చెప్పి అదృశ్యమైనట్లు ఇక్కడ పూర్వ కాలం నుండి ప్రచారంలో ఉంది. పూర్వం నుండి నేటి వరకు బుగ్గ శివాలయంలోని గర్భగుడిలో గలరాతి శివలింగాన్ని గంగమ్మ అభిషేకిస్తూ భక్తుల మదిని దోస్తుంది. ఇంతటి మహిమగల శైవ క్షేత్రం ఈ ప్రాంతంలో వెలియడం తమ అదృష్టంగా భక్తులు భావిస్తుంటారు. బెల్లంపల్లి నుండి 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ శివాలయానికి మహాశివరాత్రికి మాత్రం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపిస్తుంది. మామూలు రోజుల్లో భక్తులు ప్రైవేటు వాహనాల్లో వచ్చి వెళుతుంటారు. ప్రతీ సోమవారం , పర్వదినాల్లో ఇక్కడికి వచ్చే భక్తులకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాన ఏర్పాట్లు చేపడతారు.

## ఆటవిడుపుకు నెలవు

బుగ్గ అటవీ ప్రాంతం ఆటవిడుపుకు నెలవుగా ఉంటుంది. సెలవు దినాలు, ప్రత్యేక వారాల్లో పర్యావరణ ప్రేమికులు ఈ ప్రాంతం సందర్శించి కుటుంబాలతో సహా వనభోజనాలకు వస్తారు. ప్రాంతానికి పక్కనే ఉన్న బుగ్గ గూడెం గ్రామానికి ఆనుకొని బుగ్గ గూడెం అనే అందమైన నీటి ప్రాజెక్టు ఉంటుంది. దాని చుట్టూ పచ్చటి అడవి,పెద్ద పెద్ద ఏటవాలు కొండలు ఎంతగానో ఆహ్లాదాన్ని పంచుతాయి. షార్ట్ ఫిలిమ్స్ తీసే కళాకారులు ఈ ప్రాంతాన్ని ఎక్కువగా ఎంచుకుంటారు. సమీప గ్రామాల ప్రజలు రాజరాజేశ్వరుని సన్నిధిలో శుభకార్యాలకు ఇష్టపడతారు. కొలిచిన భక్తులకు కొంగుబంగారమై ఆధ్యాత్మిక కేంద్రంగా, ప్రకృతి పర్యాటక ప్రాంతంగా గుర్తింపు పొంది చరిత్రకెక్కినప్పటికీ నేటికీ అభివృద్ధికి దూరంగానే ఉండడం అందరినీ బాధిస్తోంది.

## జాతర కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

(గుర్రాల బాపురెడ్డి, ఈవో, బుగ్గ దేవస్థానం)



ఈసారి శివరాత్రి జాతర కోసం వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నాం. భక్తులను తరలించే ఆర్టీసీ బస్సులను నిలిపి ఉంచేందుకు స్థలాన్ని సిద్ధం చేశాం. విద్యుత్ దీపాలు, భక్తుల దర్శనాల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నాం. రూ 50, రూ 100 తో ప్రత్యేక సులభ దర్శనాలు కల్పిస్తున్నాం. అభిషేకం కోసం రూ 100 టికెట్ పెడుతున్నాం. ఈసారి రెండు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశాలు కనిపిస్తుండడంతో ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నాం.



హనుమాన్ దేవాలయంలో పూజలందుకుంటున్న ఆంజనేయుని రాతి విగ్రహం





## జాతర కోసం పనులను ముమ్మరం చేస్తున్నాం

దూడం మహేష్ (దేవస్థాన చైర్మన్)




శివరాత్రి జాతర కోసం వారం రోజులుగా పనులను ముమ్మరంగా చేపడుతున్నాం. ఈసారి ఎక్కడ భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. శానిటేషన్ సదుపాయం కల్పిస్తు న్నాం. పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు వస్త్రాలు మార్చుకునేందుకు తాత్కాలిక గదుల ను ఏర్పాటు చేస్తున్నాం. ఆర్టీసీ బస్సులు నడిచేందుకు అనువుగా బెల్లంపల్లి నుండి బుగ్గ వరకు గల కన్నాల మట్టి రోడ్డును తాత్కాలికంగా మరమ్మతులు చేపడుతున్నాం.



కొండపై ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న శివుని విగ్రహం



గర్భగుడిలో శివలింగాన్ని అభిషేకిస్తున్న నిత్య జల ధార



నందీశ్వరుని నోటి నుండి కోనేరు లోకి జాలువారుతున్న నీరు

ఏ. శివప్రసాద్
జనోదయ, బెల్లంపల్లి ఆర్సి
9849344271

# మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట భద్రత

**నిర్భయంగా ఓటు హక్కు వినియోగానికి అన్ని ఏర్పాట్లు పూర్తి**

**పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు**

**ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**పెద్దపల్లి పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**జనోదయ,పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 6:**

మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధమైందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ ఎలాంటి భయం, ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శాంతినగర్ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల పరిసరాలను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. అక్కడ అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, మరింత కట్టుదిట్టంగా ఉండాలని అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఎస్సైలు, సీఐలు, ఏసీపీలు, డీసీపీతో సమావేశమై ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించి అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఉండాలని, సమస్యాత్మకంగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక నిఘా, అదనపు బలగాలతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు.



ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్భయంగా ఓటు వేయడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించే వారు ఎవరైనా సరే, వారి మీద కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలు, అక్రమ ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడితే తక్షణమే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ భద్రతా పరిశీలన కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావు ,అధికారులు పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేస్తా

**-7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి బండారి రవీందర్ -**



**జనోదయ, మందమర్రి ఫిబ్రవరి 6:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో 7వ వార్డ్ ప్రజలు తనను ఆదరించి గెలిపించాలని గెలిచిన వెంటనే వార్డ్ అభివృద్ధికి నిస్వార్ధంగా కృషి చేస్తానని 7వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి రవీందర్ కోరారు. శుక్రవారం వార్డు పరిధిలోని కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేసేందుకు ముందుకు వచ్చానని తనను ఆదరించాలని కోరారు. వార్డ్‌లో కనీస సౌకర్యాలు, మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని తాను గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీల నిర్మాణం చేపట్టి వార్డు అన్ని విధాల అభి వృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. అర్హులైన వృద్ధులు, వితంతు, దివ్యాంగులకు పెన్షన్ లు మంజూరుకు కృషి చేస్తానన్నారు. నిరుపేద ఉన్నత విద్యా వంతులకు, చేయూత నివ్వడమే కాకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుకు కృషిచేస్తానన్నారు. వార్డ్ ప్రజలు తనను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# మోసపోకండి...గోసపడకండి

**కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పండి**

**మాజీ మంత్రి కేటీఆర్**

**జనోదయ : వేములవాడ**

మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి ప్రజలు మోసపోయి గోసపడవద్దని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. వేములవాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో శుక్రవారం కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...2023లో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మి ప్రజలు ఓటు వేసి రెండు సంవత్సరాలుగా గోస పడుతున్నారన్నారు. ఇప్పటికే మూడు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారని, 6 గ్యారంటీలు అమలు చేయడం లేదన్నారు. కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదని, మహి



ళలకు రూ. 2500 ప్రతినెల ఎందుకు ఇవ్వడంలే దని, విద్యార్థినిలకు స్కూటీలు ఇచ్చారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో 70 లక్షల మంది రైతులకు రైతుబంధు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు అని ప్రజలను మోసగిస్తుందని మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తూ మగవారికి డబుల్ చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్, బిజెపి వాళ్ల ఓట్లకు వేలాది రూపాయలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారని బరాబర్ డబ్బులు తీసుకోండని, ఓటు మాత్రం కారు గుర్తుకు వేయాలన్నారు.రాజన్న ఆలయానికి బండి ఒక్క రూపాయి అయినా తెచ్చాడా..?వేములవాడ రాజన్న ఆలయానికి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఒక్క రూపాయి అయినా అభివృద్ధి కోసం కేటాయించారా అని కేటీఆర్ ప్రశ్నించారు. రెండుసార్లు ఎంపీగా గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా ఆలయ అభివృద్ధికి కేటాయించలేదన్నారు. ఎన్నికలు రాగానే దేవుళ్ళ పేరుతో రాజకీయం చేయడం బండికి అలవాటైపోయిందన్నారు. ఏం చేశారని బిజెపికి ఓటు వేయాలో ప్రచారంలో బీజేపీ నాయకులను నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జి చల్మేడ లక్ష్మీ నరసింహారావు, బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం



### పట్టణ పాలనలో కొత్త దిశ

### ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### పాయల జలంధర్ రావ్

**జనోదయ : హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పట్టణ పాలనలో గణనీయమైన మార్పు కనిపిస్తోందని యూత్ కాంగ్రెస్ మీడియా వింగ్ మాజీ ఛైర్మెన్ పాయల జలంధర్ రావ్ అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే లక్ష్యంతో సంక్షేమం అభివృద్ధి రెండింటినీ సమన్వయంగా అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు.గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వెనుకబడిన మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాలు ప్రస్తుతం అభివృద్ధి పథంలోకి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత, ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పిందని పాయల జలంధర్ రావ్ తెలిపారు. ఎన్నికల హామీలు మాటలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పుగా మారుతున్నాయని అన్నారు.

**మహాలక్ష్మి పథకం:** పట్టణ మహిళలకు స్వావలంబన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న మహిళలు, విద్యార్థినులు, చిన్న వ్యాపారులు పెద్దగా లాభపడుతున్నారని తెలిపారు. రవాణా ఖర్చు తగ్గడం వల్ల ఉద్యోగ అవకాశాలు, విద్యా అవకాశాలు మరింత విస్తరించాయని చెప్పారు.

**రూ.500 గ్యాస్ సిలిండర్, కుటుంబాలపై భారం తగ్గింపు**

రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద ఊరటగా మారిందని అన్నారు. పెరుగుతున్న ధరల మధ్య వంట గ్యాస్‌పై వచ్చే ఖర్చు తగ్గడం వల్ల కుటుంబ ఆర్థిక స్థితి స్థిరపడుతోందని పేర్కొన్నారు.

**గృహ జ్యోతి, పట్టణ ప్రజలకు విద్యుత్ ఉపశమనం**

గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం వల్ల పట్టణ ప్రాంతాల్లో నివసించే పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు నెలవారీ ఖర్చులు తగ్గాయని తెలిపారు. విద్యుత్ బిల్లుల భారం తగ్గడంతో ఇతర అవసరాలపై ఖర్చు చేయగలిగే పరిస్థితి ఏర్పడిందన్నారు.

**రైతు భరోసా, పట్టణాల చుట్టుపక్కల రైతులకు భరోసా**

రైతు భరోసా పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందడంతో పట్టణాల చుట్టుపక్కల వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం లభిస్తోందని పాయల జలంధర్ రావ్ చెప్పారు. పట్టణ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరస్పరం బలపడేలా ఈ పథకం దోహదపడుతోందన్నారు.

**ఇందిరమ్మ ఇళ్లు, పేదల ఇంటి కలకు నెరవేర్పు**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు స్వంత ఇల్లు అనే కల ఇప్పుడు వాస్తవంగా మారుతోందని తెలిపారు. పట్టణ పేదలకు గౌరవప్రదమైన జీవన పరిస్థితులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

**మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల విప్లవాత్మక మార్పులు...**

ప్రస్తుతం మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్యల పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థల ఆధునీకరణ, సీసీ రోడ్ల నిర్మాణం, ఎల్‌ఈడీ వీధిదీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి, పేద బస్తీల సమగ్రాభివృద్ధి వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. పట్టణాభివృద్ధి అంటే కేవలం భవనాలు, రోడ్ల నిర్మాణమే కాకుండా ప్రజలకు మెరుగైన జీవన వాతావరణాన్ని కల్పించడమే అసలైన అభివృద్ధి అని ఆయన అన్నారు.

**గడపకు పట్టణ పాలన**

కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణ పాలనను కార్యాలయాలకే పరిమితం చేయకుండా ప్రజల గడపకు తీసుకువచ్చిందని పాయల జలంధర్ రావ్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో వేగం, బాధ్యతాయుత పాలన, ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయం వల్ల స్థానిక సమస్యలు తక్షణమే పరిష్కారమవుతున్నాయని అన్నారు.

**రాజకీయ ప్రయోజనాలకు కాదు...**

ప్రజల అవసరాలకే ప్రాధాన్యం గతంలో మున్సిపాలిటీలను రాజకీయ లాభాల కోసం మాత్రమే వినియోగించిన పాలకులకు భిన్నంగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలనే కేంద్రంగా చేసుకుని విధాన నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ స్థానిక సంస్థలకు బలం చేకూర్చే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు.

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం ఖాయం**

ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగానే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 90 శాతం మున్సిపాలిటీలను కైవసం చేసుకోవడం ఖాయమని పాయల జలంధర్ రావ్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం బలంగా నెలకొనిందని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో పట్టణాభివృద్ధికి కొత్త దిశ చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మరో చరిత్రను సృష్టించబోతోందని ఆయన తెలిపారు.

# వైభవ్ శతక విధ్వంసం..

**నాలుగొందలు కొట్టిన టీమిండియా**

అండర్-19 వరల్డ్‌కప్ ఫైనల్లో భారత ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(175) శతక్కొట్టుడు కొట్టాడు. దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి పంపి ఇంగ్లండ్ బౌలర్లకు వెన్నులో వణుకు పుట్టిస్తూ.. మెరుపు సెంచరీతో భారీ స్కోర్‌కు బలమైన పునాది వేశాడు. కెప్టెన్ ఆయుష్ మాత్రే(53), ఆఖర్లో అభిగ్యాన్ కుందు (40) సైతం దంచేశారు. ఆఖర్లో కనిష్క్ చౌహన్(37 నాటౌట్) మెరుపులతో టీమిండియా నాలుగొందలు కొట్టింది. అజేయంగా ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత జట్టుకు అంతిమ పోరులోనూ బ్యాటర్లు కొండంత స్కోర్ అందించారు. ఇంగ్లండ్ బౌలర్లను ఊచకోత కోస్తూ వైభవ్ సూర్యవంశీ(175) విధ్వంసం సృష్టించాడు. 20 పరుగులకే ఆరోన్ జార్జ్(9) ఔటైనా.. వైభవ్ ఆకాశమే హద్దుగా ఆడుతూ కెప్టెన్ ఆయుష్ మాత్రే(53)తో కలిసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. బంతి గమ్యం బౌండరీయే అన్నట్టుగా చెలరేగి స్కోర్ బోర్డును ఉరికించిన అతడు 55 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. శతకం తర్వాత కూడా జోరు తగ్గించని వైభవ్ జట్టు స్కోర్ 251వద్ద వెనుదిరిగాడు. వైభవ్ అనంతరం విహాన్ మల్హోత్రా (30), వేదాంత్ త్రివేది(32)లో అర్ధ శతక భాగస్వామ్యం నెలకొల్పారు. వీరిద్దరిని జేమ్స్ మింటో వెనక్కి పంపడంతో ఇంగ్లండ్ ఊపిరిపీల్చుకుంది. కుందు, కనిష్క్ మెరవగా..వైభవ్ ఉన్నంత సేపు రాకెట్‌లా పరుగెత్తిన భారత స్కోర్‌బోర్డు.. విహాన్, వేదాంత్‌లు వెనుదిరిగాక నెమ్మదించింది. అయితే.. కాస్త కుదురుకున్నాక గేర్ మార్చిన అభిగ్యాన్ కుందు(40) మన్నీ ఓవర్లో 4, 6, 4, 4తో స్కోర్ 350 దాటించాడు. ఆ తర్వాత పుంజుకున్న ప్రత్యర్థి బౌలర్లు అంబ్రిష్(18)ను బౌల్డ్ చేయగా.. ఖిలాన్ పటేల్(3)ను సెబాస్టియన్ బోల్తా కొట్టిం చాడు. అనంతరం కనిష్క్ చౌహన్(27 నాటౌట్), హెనిల్ పటేల్(5), జతగా ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో రెండు ఫోర్లతో టీమిండియా 400ల మార్క్ చేరింది. టాపార్డర్, మిడిలార్డర్ రాణించగా ప్రత్యర్థికి 412 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది మాత్రే సేన.






# 2వ వార్డులో హోరెత్తిన నిచ్చకోల వంశీకృష్ణ ప్రచారం



**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 6:**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బెల్లంపల్లి 2వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నిచ్చకోల వంశీకృష్ణ శుక్రవారం తన ప్రచారాన్ని హోరెత్తించారు.వార్డులోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో వందలాది మంది ప్రజలు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని వంశీకృష్ణకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఓటర్ల నుంచి అపూర్వ స్పందన లభించింది.తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నానని, తన ఎన్నికల గుర్తు అయిన 'బ్యాటు' గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు .వార్డు అభివృద్ధి కోసం తపించే వ్యక్తిగా, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా వంశీకృష్ణ గడప గడపకూ వెళ్లి ఓటర్లను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2వ వార్డులో ఏళ్ల తరబడి నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా వార్డులోని అన్ని వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం, అధునాతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు.

# బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్

**30 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత**

**వార్డెన్ నిర్లక్ష్యంపై అర్ధరాత్రి వసతి గృహం ఎదుట విద్యార్థినిల ఆందోళన**

**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 6:**





మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తిలో గల బాలికల వసతి గృహంలో శుక్రవారం రాత్రి ఫుడ్ పాయిజన్ వల్ల 30 మంది విద్యార్థినిలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. రాత్రి వసతి గృహంలో భోజనం చేస్తున్న సమయంలో విద్యార్థులంతా కడుపునొప్పితో వాంతులు చేసుకున్నారు. విద్యార్థులను తిరుమల, తమన్నా, శాలిని, కోమల, మాధవి, మల్లేశ్వరి, జయశ్రీ, రక్షిత, జోష్ణ లతోపాటు మరో 20 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బాధిత విద్యార్థినిల కథనం ఎలా ఉంది. శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో సిబ్బంది భోజనం పెట్టారని చెప్పారు. భోజనంలో పెట్టిన మీల్ మేకర్ కూరలో పురుగులు వచ్చాయని వాటిని చూసుకోక తినడంతో వాంతులు చేసుకున్నామని తెలిపారు. శుక్రవారం రాత్రి వార్డెన్ సుజాత రాలేదని చెప్పారు. రాత్రి 7 గంటలకు ఈ సంఘటన జరిగిందని, వార్డెన్‌కు సమాచారం ఇవ్వడంతో ఆమె రాత్రి 10 గంటల వరకు వసతి గృహానికి స్థానికంగా ఉన్న ఆర్ఎంపి వైద్యుని పిలిపించి వైద్యం చేయించిందని విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రోజు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పురుగులతో కూడిన భోజనాన్ని పెడుతున్నారని తెలిపారు. వార్డెన్ స్పందించకపోవడం పట్ల వారు పెద్ద ఎత్తున మండిపడ్డారు. అర్ధరాత్రి 11 గంటల సమయంలో విద్యార్థినిలు హాస్టల్ బయట కింద కూర్చుని తమ నిరసన తెలిపారు. ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్థినిల పరిస్థితి తీవ్రంగా మారడంతో వారిని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. వసతి గృహం ఎదుట విద్యార్థినిలు



ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకొని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు అక్కడికి చేరుకున్నారు. విద్యార్థినిలతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

**17వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం**



**జనోదయ, మందమర్రి జనవరి 6:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ అబివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ నాయ కులు స్పష్టం చేశారు. పట్టణం లోని 17వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చందనగిరి లావణ్య – శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. క్యాతనపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలన్నారు.రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో 17వ వార్డును అన్ని రంగాల్లో అబివృద్ధి చేస్తామన్నారు. అలాగే వార్డ్ పరిధిలో నిరుప యోగంగా ఉన్న పంచశీల మైదానాన్ని పునరుద్దరించి వార్డ్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, వార్డ్ ఇంచార్జీలు తుంగపిండి రాజేష్ కుమార్,నర్సయ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సమ్మక.. సారక్క రంగనాయకుల
# గుట్ట హుండీ లెక్కింపు

**జనోదయ, హుజురాబాద్ ఫిబ్రవరి 06**

శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర రంగనాయకుల గుట్ట హుండీ లెక్కింపు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ టౌన్ సీఐ కరుణాకర్ ఆధ్వర్యంలో లెక్కింపు చేపట్టడం జరిగింది.. సమ్మక్క సారలమ్మ జాతర జాతరలో ఆదాయ వివరాల ప్రకారం బహిరంగ వేలం ద్వారా 2,43,000, ప్రత్యేక దర్శనం ద్వారా 1,82,370, మొక్కుబడి ద్వారా1,21,430, కేశఖండన ద్వారా 66,900, థాయ్ బజార్ టెండర్ ద్వారా43,600, షెడ్యూల్ ఫారం ద్వారా 3,400 హుండీ ఆదాయం మొత్తం 16,94,559 రూపాయలు.. బంగారం,వెండి మిశ్రమంగా వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి, సత్యనారాయణ పరిశీలకులు దేవాదాయ, ధర్మదయా శాఖ కరీంనగర్, కే. సుధాకర్ కార్య నిర్వహణ అధికారి, గంట కిరణ్ రెడ్డి మరియు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## రేవంత్ పాలనలో
# అన్నివర్గాలకు మోసం

**బెల్లంపల్లి బహిరంగ సభలో మాజీ మంత్రి హరీష్ రావు**

**జనోదయ, బెల్లంపల్లి, ఫిబ్రవరి 6:**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల ఆశలను వమ్ము చేశారని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సభలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వైఫల్యాలు చూస్తుంటే మున్సిపల్ ఎన్నికల్లో బెల్లంపల్లి గడ్డమీద ఈసారి గులాబీ జెండా ఎగురుతుందన్న ధీమాను వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూధిన మహా నాయకుడన్నారు. బెల్లంపల్లి ప్రాంతాన్ని ఓపెన్ కాస్ట్ కాకుండా కాపాడారని తెలిపారు. వేలాది మందికి ఇళ్ల పట్టాలను అందించారని గుర్తు చేశారు. వృద్ధులకు రెండువేల పింఛన్ అందించారని చెప్పారు. ఆడబిడ్డల పెళ్ళిలో కళ్యాణ లక్ష్మి అందించారని, అనేక పథకాలు పేదలకు అందేలా చూశారని చెప్పారు. బెల్లంపల్లిని రెవెన్యూ డివిజన్ గా మార్చారని, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తానని 6 వందల రోజుల్లో కూడా అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. హైదరాబాదు నుండి మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించేందుకు బెల్లంపల్లికి నోట్ల కట్టలు పంపిస్తున్నాడని చెప్పారు. బెల్లంపల్లి ప్రజలు మోసపోయి గోస పడవద్దని కోరారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక భూముల ధరలు పడిపోయాయని, బంగారం ధరలు ఆకాశాన్ని ఉంటాయని అన్నారు. కళ్యాణ్ లక్ష్మి చెక్కులు కూడా సమయానికి అందించలేదని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో కేసీఆర్ కిట్ మాయమైందని గుర్తు చేశారు. సింగరేణి సంస్థ కూడా స్కాం గా మారిపోయిందని అన్నారు. వంద మందికి కూడా సింగరేణిలో ఉద్యోగాలు ప్రభుత్వం కల్పించలేకపోయిందని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ లు వేయడంలో కూడా ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందని చెప్పారు. రైతులకు యూరియా అందించలేని దౌర్భాగ్యం మూటగట్టుకుందని స్పష్టం చేశారు. గద్దెనెక్కేవరకు జర్నలిస్టులకు ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చాక అక్రమ కేసులు, జీవోల పేరుతో తీవ్రంగా మోసం చేశారని అన్నారు. సోషల్ మీడియా ప్రతినిధులను చెంపలు చెల్లుమని పించాలనిపిస్తుంధని తన అక్కసు వెల్లబోశారని గుర్తు చేశారు. ప్రజలు ఆలోచించి ఈ మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్, మున్సిపల్ ఇన్చార్జి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# పొన్నారంలో పిచ్చి మొక్కల తొలగింపు



**జనోదయ , మందమర్రి ఫిబ్రవరి 6:**

మండలంలోని పొన్నారం గ్రామంలో రోడ్డుకిరువైపుల ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు పనులను గ్రామ సర్పంచ్ పెంచాల మధు శుక్రవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం నుండి ఆదిల్ పేట, వెంకటాపూర్ వెళ్ళేదారుల్లో రోడ్ కిరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పి చ్చి మొక్కలు రోడ్డు పైకి వస్తుండటం, దీనికి తోడు మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తర చూ ప్రమాదాల బారిన పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల, వాహన దారుల ఇబ్బందులను దృష్టి లో పెట్టుకొని పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమం చేపట్టిన ట్లు తెలిపారు. అంతే కాకుండా గ్రామంలోని పలు వీధుల్లో డ్రైనేజీలో పూడిక పేరుకు పోయి దుర్గంధం వెదజల్లు తుం దని దీని మూలంగా గ్రామస్థులు అనారోగ్యం పాలవుతు న్నారని గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టు కొని పూడిక తీత పనులను చేపట్టినట్లు వివరించారు.

జనోదయ



# విశ్వ విజేతగా భారత్

○ వైభవ్ సూర్యవంశీ శతక విధ్వంసం

**అండర్-19 ప్రపంచకప్ భారత్ కైవసం**

**ఫైనల్లో ఇంగ్లండ్‌పై అద్భుత విజయం**





**అండర్-19 ప్రపంచకప్‌లో భారత్ టైటిల్ విజేతగా నిలిచింది. టైటిల్ ఫేవరేట్ హోదాకు తగ్గట్లు మెగాటోర్నీలో అపజయమెరుగని యువ భారత్ ఆరోసారి వరల్డ్‌కప్‌ను తమ సొంతం చేసుకుంది. శనివారం పరుగుల వరద పారిన ఫైనల్ పోరులో ఇంగ్లండ్‌పై టీమ్‌ఇండియా 100 పరుగుల తేడాతో చరిత్రాత్మక విజయాన్ని అందుకుంది. మెగాటోర్నీలో ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ ముందుకు సాగిన ఆయూశ్ మాత్రె సారథ్యంలోని యువ భారత్..విజయదుందుభి మోగించింది. తొలుత ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(80 బంతుల్లో 175, 15ఫోర్లు, 15సిక్సులు) ధనాధన్ సెంచరీకి తోడు కెప్టెన్ ఆయూశ్ మాత్రె(53), అభిజ్ఞాన్ కుందు(40) రాణించడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 411/9 స్కోరు చేసింది. హైదరాబాదీ బ్యాటర్ ఆరోన్ జార్జ్ (9)నిరాశపరిచినా..సూర్యవంశీ తన సహజసిద్ధమైన శైలిలో బౌండరీలతో విరుచుకుపడ్డాడు.**

**హరారే:** అండర్-19 ప్రపంచకప్‌లో భారత్ టైటిల్ విజేతగా నిలిచింది. టైటిల్ ఫేవరేట్ హోదాకు తగ్గట్లు మెగాటోర్నీలో అపజయమెరుగని యువ భారత్ ఆరోసారి వరల్డ్‌కప్‌ను తమ సొంతం చేసుకుంది. శనివారం పరుగుల వరద పారిన ఫైనల్ పోరులో ఇంగ్లండ్‌పై టీమ్‌ఇండియా 100 పరుగుల తేడాతో చరిత్రాత్మక విజయాన్ని అందుకుంది. మెగాటోర్నీలో ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ ముందుకు సాగిన ఆయూశ్ మాత్రె సారథ్యంలోని యువ భారత్.. విజయదుందుభి మోగించింది. తొలుత ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(80 బంతుల్లో 175, 15ఫోర్లు, 15 సిక్సులు) ధనాధన్ సెంచరీకి తోడు కెప్టెన్ ఆయూశ్ మాత్రె(53), అభిజ్ఞాన్ కుందు(40) రాణించడంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 411/9 స్కోరు చేసింది. హైదరాబాదీ బ్యాటర్ ఆరోన్ జార్జ్ (9)నిరాశపరిచినా..సూర్యవంశీ తన సహజసిద్ధమైన శైలిలో బౌండరీలతో విరుచుకుపడ్డాడు. 55 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్న ఈ బీహారీ బుడతడు ఒకానొక దశలో డబుల్ సెంచరీపై కన్నేశాడు. సూర్యవంశీ బాదుడుకు టీమ్‌ఇండియా 500 మార్క్ అందుకుంటుదనుకున్న అభిమానులకు అతని నిష్క్రమణతో నిరాశే ఎదురైంది. జేమ్స్ మింటో(3/63), అలెక్స్ గ్రీన్(2/49) ఆకట్టుకున్నారు. లక్ష్యఛేదనలో ఇంగ్లండ్ 40.2 ఓవర్లలో 311 పరుగులకు ఆలౌటైంది. కాలెబ్ ఫాల్క్‌నర్(115) సెంచరీతో ఒంటరిపోరాటం చేసినా లాభం లేకపోగా, బెన్ డాకిన్స్(66) రాణించాడు. అంబరీశ్(3/56) మూడు వికెట్లు తీయగా, దీపేశ్ (2/64), కనిష్క్(2/63) రెండేసి వికెట్లు దక్కించుకున్నారు. అద్భుత ప్రదర్శనతో భారత ప్రపంచకప్ విజయంలో కీలకంగా వ్యవహరించిన వైభవ్ సూర్యవంశీకి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు సిరీస్ దక్కింది.

**వైభవ్ ధనాధన్:**

టీమ్‌ఇండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరోమారు తన సత్తా ఏంటో ప్రపంచ వేదికపై చూపెట్టాడు. టోర్నీ ఏదైనా ఆకాశమే హద్దుగా చెలరేగడం నైజంగా మార్చుకున్న సూర్యవంశీ..అండర్-19 వరల్డ్‌కప్ ఫైనల్లోనూ అదే చేసి చూపెట్టాడు. ఇంగ్లండ్‌తో ఫైనల్లో 20 పరుగులకే సహచర ఓపెనర్ ఆరోన్ ఔటైన వేళ తాను ఉన్నా నంటూ సూర్యవంశీ చెలరేగిన తీరు నభూతో నభవిష్యత్. ఇంగ్లండ్ బౌలర్లను ఉతికిఆరేస్తూ సూర్యవంశీ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. పిచ్‌పై బంతి పడటం ఆలస్యం..తన ట్రేడ్‌మార్క్ షాట్లతో అలవోకగా ఫోర్లు, సిక్సులు కొట్టడంతో ఇంగ్లండ్ బౌలర్లు చేష్టలుడిగిపోయారు.సూర్యవంశీ ధాటికి తొలి 10 ఓవర్లు ముగిసే సరికి భారత్ 79/1 స్కోరు చేసింది. మరో ఎండ్‌లో ఆయూశ్ అండగా మరింత రెచ్చిపోయిన వైభవ్ 32 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. అయితే మరో 50 పరుగులు చేరుకునేం దుకు వైభవ్ 23 బంతులు అవసరమ య్యాయి. అంటే ఈ యువ బ్యాటర్ విధ్వంసం ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చు. 71 బంతుల్లో 151 చేరుకున్న వైభవ్‌ను అడ్డుకునేందుకు ఇంగ్లండ్ ఎన్ని రకాలుగా ప్రయత్నం చేసినా లాభం లేకపోయింది. పోటీపడి సిక్సులు, ఫోర్లు బాదడంతో టీమ్ ఇండియా స్కోరు రాకెట్ వేగాన్ని తలపించింది. డబుల్ సెంచరీ దిశగా సాగుతున్న క్రమంలో లమ్స్‌డెన్ బౌలింగ్‌లో కీపర్ రూ క్యాచ్‌తో వైభవ్ నిష్క్రమించడంతో ఇంగ్లండ్ ఊపిరి పీల్చుకుంది. ఆ తర్వాత వేదాంత్(32), విహాన్(30), అభిజ్ఞాన్(40), కనిష్క్(37 నాటౌట్) తలా కొన్ని పరుగులు చేయడంతో భారీ స్కోరు సాధ్యమైంది.

**ఫాల్క్‌నర్ పోరాడినా:**

భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్‌కు మెరుగైన శుభారంభం దక్కింది. ఓపెనర్లు డాకిన్స్, మూర్స్(17) ధాటి ఆడటంతో ఇంగ్లండ్ దూకుడు కనబరిచింది. వీరికి తోడు మయేస్ (45) ఉన్నంతసేపు బ్యాటు ఝులిపించడంతో ఒక దశలో ఇంగ్లండ్ 173/3 మెరుగ్గా కనిపిం చింది. టీమ్‌ఇండియా బౌలర్ల ధాటికి వరుసగా వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్‌ను ఫాల్క్‌నర్ ఆదుకునే ప్రయత్నం చేశాడు.




# ధనాధన్‌కు సై..నేటినుంచి టీ20 ప్రపంచకప్

**టైటిల్ ఫేవరేట్‌గా భారత్**

**అమెరికాతో తొలి పోరు**

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్ టోర్నీకి సమయం ఆసన్నమైంది. భారత్, శ్రీలంక ఆతిథ్యంలో శనివారం మెగాటోర్నీ మొదలుకాబోతున్నది. బంగ్లాదేశ్‌పై బహిష్కరణ వేటు, భారత్‌తో తాము ఆడేది లేదంటూ పాకిస్థాన్ బీరాలు, ఐసీసీ కఠిన చర్యలు వెరసి మరికొన్ని గంటల వ్యవధిలో ప్రపంచకప్ సమరం మన ముందుకు రాబోతున్నది. మొత్తం 20 జట్లు పోటీపడుతున్న మెగాటోర్నీలో టీమ్‌ఇండియా డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలో ఉండగా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా కప్ వేటలో కసిగా ఉన్నాయి. 20 జట్లు నాలుగు గ్రూపులుగా ఐదేసి జట్లతో పోటీపడనున్నాయి. క్రికెట్‌ను అన్ని దేశాలకు విస్తరించాలన్న ఐసీసీ భవిష్యత్ ప్రణాళికల నేపథ్యంలో ఈసారి కొత్త జట్లకు అవకాశం కల్పించారు.ప్రతి గ్రూపులో ఒక్కో జట్టు నాలుగేసి మ్యాచ్‌లు ఆడనుంది. ప్రతీ గ్రూపులో టాప్-2లో నిలిచిన జట్లు నేరుగా సూపర్-8కు అర్హత సాధిస్తాయి. ఇందులో నుంచి టాప్-4 సెమీఫైనల్లో నిలుస్తాయి. మార్చి 8వ తేదీన ఫైనల్ పోరు జరుగనుంది. భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుల మధ్య కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి తటస్థ వేదికలో చిరకాల ప్రత్యర్థులు తలపడనున్నాయి. ఒకవేళ పాక్ ఫైనల్ చేరితే భారత్‌లో కాకుండా శ్రీలంకలో మ్యాచ్ జరుగనుంది. ఈసారి భారత్‌లో మొత్తం ఐదు వేదికలు ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్‌లో మెగాటోర్నీ మ్యాచ్‌లు జరుగనుండగా, శ్రీలంకలో కొలంబో, పల్లెకిలె ఆతిథ్యమివ్వనున్నాయి.

**భారత్ వర్సెస్ అమెరికా**

టీ20 ప్రపంచకప్‌లో గ్రూపు-ఏలో ఉన్న డిఫెండింగ్ చాంపియన్ భారత్..తమ తొలి మ్యాచ్‌లో పసికూన అమెరికాతో తలపడనుంది. టైటిల్ ఫేవరేట్లలో ఒకటైన టీమ్‌ఇండియా మెగాటోర్నీని ఘనంగా ప్రారంభిచాలన్న పట్టుదలతో ఉంది. సొంత గడ్డపై తిరుగులేని సూర్య కుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. 2023లో సొంత ఇలాఖాలో అందినట్లే అంది చేజారిన వన్డే ప్రపంచకప్ అభిమానుల మదిలో ఇంకా మెదలుతూనే ఉన్న నేపథ్యంలో భారత్ ఈసారైనా అంచనాలు అందుకుంటుందా అన్నది ఆసక్తికరంగా మారింది.గ్రూపు దశలో అమెరికా, నమీబియా, నెదర్లాండ్స్, పాకిస్థాన్‌తో ఆడనున్న భారత్.. సూపర్-8 చేరడం లాంఛనమే అయినా టోర్నీ సాగుతున్నా కొద్ది మజా మరోస్థాయికి చేరనుంది. అభిషేక్‌శర్మ, ఇషాన్ కిషన్, సూర్యకుమార్, తిలక్‌వర్మ సూపర్ ఫామ్ మీదుండటం టీమ్‌ఇండియాకు కలిసి వచ్చే అంశం. బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ పేస్ దళాన్ని నడిపించనుంది, వరుణ్, కుల్దీప్, అక్షర్ స్పిన్ బాధ్యతలు పంచుకోనున్నారు. మొ త్తంగా సొంత ఇలాఖాలో సత్తాచా టేందుకు భారత్ సై అంటున్నది.

**భారత్ షెడ్యూల్**

| | |
|---|---|
| ఫిబ్రవరి 7: | అమెరికా |
| ఫిబ్రవరి 12: | నమీబియా |
| ఫిబ్రవరి 15: | పాకిస్థాన్ |
| ఫిబ్రవరి 18: | నెదర్లాండ్స్ |

**మ్యాచ్‌లన్నీ స్టార్ స్పోర్ట్స్‌లో**

